www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు: 08 వెల : రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681

published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar | హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 132 | బుధవారం | 23.10.2024

# కాంగ్రెస్‌ది నీచమైన కల్చర్

**సీఎంను మార్చేందుకు కాంగ్రెస్ భారీ కుట్ర**
**అలా భావించినప్పడే మతకల్లోలాలు సృష్టిస్తది**
**1982, 1983లోనూ ఇలాంటి ఘర్షణలకు కారణం**
**ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు**
**ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్స్ అని ప్రభుత్వం చెప్తుంది**
**ఎవరు ఎందుకు దాడి చేశారో అసలే చెప్పడం లేదు**
**పోలీసులతో అణిచి వేస్తే సమస్యలు పరిష్కారం కావు**

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :** కాంగ్రెస్ పార్టీది చాలా నీచమైన కల్చర్ అని, పార్టీలో ముఖ్యమంత్రులను మార్చాలని భావించినప్పుడు కూడా మతకల్లోలాలు సృష్టించిన పార్టీ అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. మర్రి చెన్నారెడ్డిని దించడానికి, కోట్ల విజయభాస్కర్ రెడ్డిని దించడానికి మతకల్లోలాలు సృష్టించారని వ్యాఖ్యానించారు. మంగళవారం ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. 1978లో చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు హైదరాబాద్ మంటల్లో మాడిపోయి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. చెన్నారెడ్డిని గద్దె దింపాలని ఈ మతకల్లోలాలు సృష్టించారన్నారు. 1982, 1983లోనూ ఇలాంటి ఘర్షణలకు కాంగ్రెస్ కారణమైందన్నారు. సికింద్రాబాద్‌లో తాము ప్రశాంత వాతావరణంలో ర్యాలీ

మిగతా 2లో..





## ఎన్ఐసీ చేతికి ధరణి బాధ్యతలు

**ఉత్తర్వులు జారీ చేసిన రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ**
**దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం తగ్గుదల**
**ఇప్పటి వరకు ప్రైవేట్ సంస్థ టెరాసిస్ వద్ద ధరణి పోర్టల్**
**ఎన్ఐసీ పనితీరు బాగుంటే మరో రెండేళ్లు నిర్వహణ బాధ్యతలు**
**ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పోర్టల్**
**కసరత్తు ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వం**

2

## కేటీఆర్.. బేవకూఫ్ మాటలు బంద్ చేయ్..

**నువ్వా సీఎం రేవంత్ రెడ్డిని తిట్టేది**
**నీకు బుక్ నాలెడ్జ్ తప్ప ప్రాక్టికల్ నాలెడ్జ్ లేదు**
**తిట్లలో రేవంత్ వద్ద ట్రైనింగ్ తీసుకో..**
**నేను టైం అడుగుతా**
**కర్ణాటక ఎన్నికల్లో కుమార స్వామికి డబ్బులు పంపలేదా?**
**బీఆర్ఎస్ దండుపాళ్యం గ్యాంగ్‌లా తయారయ్యింది**
**కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**ప్రజానావ, ఖైరతాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి ఏం చేసినా దాన్ని చెడుగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు వక్రీకరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా కన్ఫ్యూజ్ క్రియేట్ చేస్తోందన్నారు. తిట్లలో రేవంత్ రెడ్డి వద్ద మాజీ మంత్రి కేటీఆర్ శిక్షణ తీసుకోవాలని, కావాల్సి వస్తే తాను రేవంత్ సమయం అడుగుతానని చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బాయిలర్ కోడి కేటీఆర్ అని.. నాటుకోడి రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు. దామగుండం రాడార్ స్టేషన్‌పై బీఆర్ఎస్ పార్టీ వ్యవహార శైలిని తప్పుబట్టారు. 'నువ్వు రేవంత్ నీ తిడతవా? అతడిని గెలకడం ఎందుకు? ఆయన తిడితే కేసులు

మిగతా 2లో..



## కామన్వెల్త్ నుంచి హాకీ, క్రికెట్ ఔట్

- కామన్వెల్త్ క్రీడల సమాఖ్య ప్రకటన
- 10 ఈవెంట్‌లను మాత్రమే నిర్వహించాలని నిర్ణయం
- గ్లాస్గో నగరంలో 2026 కామన్వెల్త్ క్రీడలు

2

## ఇదొక గుణపాఠం కావాలి

### ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే వదిలిపెట్టం



**నాపై మంత్రి కొండా సురేఖ చౌకబారు కామెంట్స్**
**అందుకే ఆమెపై రూ.100 కోట్ల డిఫమేషన్ వేశా**
**పిరికిపంద దాడులకు బలమైన స్టాండ్ తీసుకున్న**
**రాజకీయ కక్షతో నీచమైన వ్యాఖ్యలు చేస్తే ఊరుకోను**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**రాష్ట్రంలో హోంమంత్రి లేకనే శాంతి భద్రతలు అదుపు తప్పాయి**
**అసమర్థ, అవినీతి పాలనే రాష్ట్రానికి శాపంగా మారిందని కామెంట్స్**

2

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ



2

- విచారణకు హాజరుకానున్న ఇంజినీర్లు, ఉన్నతాధికారులు
- ఈ నెల 29 వరకు కొనసాగనున్న క్రాస్ ఎగ్జామినేషన్
- ఇప్పటికే విచారించిన ఇంజనీర్లను మళ్లీ పిలవాలని నిర్ణయం
- ఫైనల్ రిపోర్టులను కమిషన్‌కు అందజేయనున్న ఎన్డీఎస్ఏ, విజిలెన్స్
- చివరగా లీడర్లను బహిరంగ విచారణకు కమిషన్ పిలిచే ఛాన్స్

## కేటీఆర్.. మీ వీడియోలు బయట పెట్టాలా?



**నువ్వు, నీ అయ్య సిగ్గుతో తల ఎక్కడ పెట్టుకుంటారు..?**
**హైడ్రాకు మద్దతిచ్చానని నాపై తప్పుడు ప్రచారం చేస్తావా?**
**బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు సీరియస్**
**మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా**

2



## బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రాలేదు

- విద్యుత్ ఛార్జీలపై ఈఆర్సీ దగ్గరకు కేటీఆర్ వెళ్లడం జోక్
- కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి తెచ్చిన నిధులేవీ?
- మంత్రి కోమటిరెడ్డి

02

## భారీ వర్షానికి బెంగళూరు అస్తవ్యస్తం

### స్తంభించిన జనజీవనం

**ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలు**
**చెరువులను తలపిస్తున్న రహదారులు**
**సోషల్ మీడియాలో తమ గోడు వెళ్లబోసుకుంటున్న ప్రజలు**
**కుప్పకూలిన భవన నిర్మాణం**
**శిథిలాల కింద చిక్కుకున్న 17మంది**



2




# ఎన్ఐసీ చేతికి ధరణి బాధ్యతలు


**ప్రజానావ, ఖైరతాబాద్ :**

గత ప్రభుత్వం తీసువచ్చిన ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్ఐసీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ధరణి బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రైవేటు సంస్థ టెరాసిస్ ను కాదని, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్ కి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఎన్ఐసీతో కీలక ఒప్పందం చేసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎన్ఐసీ మూడేళ్ల పాటు ధరణి నిర్వహణ బాధ్యతలు నిర్వహించనుంది. ఎన్ఐసీ పనితీరు బాగుంటే మరో రెండేళ్లు నిర్వహణ బాధ్యతలను పొడిగించనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ తెలిపింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

**భూమాత పోర్టల్..**

మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు ప్రక్రియను సర్కార్ ఇటీవల పూర్తి చేసింది. త్వరలో పేరు కూడా మార్చబోతున్నది. ధరణి పోర్టల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరిస్తున్నారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలిపోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# కేటీఆర్.. బేవకూఫ్ మాటలు బంద్ చేయ్




(మొదటి పేజీ తరువాయి)

పెట్టడం ఎందుకు?' అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ దండుపాళ్యం గ్యాంగ్‌లా తయారయ్యిందని విరుచుకుపడ్డారు. కేటీఆర్ నంబర్ వన్ బేవకూఫ్ అంటూ విమర్శించారు.

**నవీన్ పట్నాయక్‌కి ఫండింగ్ చేయలేదా? ..**

కేటీఆర్ మమ్మల్ని గెలకడం ఎందుకు అంటూ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. రేవంత్ రెడ్డిని హౌలగాడు అంటూ కేటీఆర్ మాట్లాడడం నాకు బాధ అనిపించింది. కేటీఆర్‌కు అంతా బుక్ నాలెడ్జి తప్ప ప్రాక్టికల్ నాలెడ్జి లేదు' అని వివరించారు. కాంగ్రెస్ మీద బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. పదేళ్లు రాజభోగాలు అనుభవించిన ఆయన.. ఇప్పుడు అవన్నీ దూరం అవ్వడంతో పిచ్చిలేసి మాట్లాడుతున్నారని విమర్శించారు. కర్ణాటక ఎన్నికల్లో కుమార స్వామికి కేటీఆర్ డబ్బులు పంపలేదా? కేజ్రీవాల్‌ను పంపింది నువ్వే కదా.. అందుకే మీ చెల్లెల్ని జైల్లో పెట్టింది కదా బీజేపీ. నవీన్ పట్నాయక్‌కి ఫండింగ్ చేయలేదా? నాలుగైదు రాష్ట్రాలకు డబ్బులు ఫండింగ్ చేసిన నువ్వు.. మాపై నిందలు వేయడం ఏంటి?' అని జగ్గారెడ్డి రెచ్చిపోయారు.

# కాంగ్రెస్‌ది నీచమైన కల్చర్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించామని, బీజేపీ కార్యకర్తల ముసుగులో కొందరు దుండగులు తమ ర్యాలీలో చేరి రాళ్లు, చెప్పులు విసిరారని మండిపడ్డారు. పారిపోతున్న వారిని పట్టుకొని మరీ పోలీసులు చితకబాదినట్లు వెల్లడించారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుందన్నారు. తమ పార్టీలో ప్రతీకారం అనేది ఉండదన్నారు.

**హైడ్రా ఉద్దేశం వేరే ఉంది...**

కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదమని, కానీ మతోన్మాదులను ప్రోత్సహిస్తుందని ఎంపీ ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో ఎన్నో సందర్భాలలో బాంబులు పేలాయని ఆరోపించారు. ఈ పేలుళ్లలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందన్నారు. ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసం జరుగుతుందని గవర్నర్‌ను కలిశామని తెలిపారు. ఈ ఘటనల వెనుక ఎవరున్నారో ప్రభుత్వం బయటపెట్టలేదని, ఎవరు ఎందుకు దాడి చేశారో చెప్పలేదన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన వారు పక్కనే హోటల్‌లో ఉన్నవారే అని స్థానికులు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతుందని, దీంతో తమపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశారని తెలిపారు. ఎంఐఎం పార్టీ అఫీజ్మెంట్ కోసం కాకుండా ప్రజా పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. హైడ్రా ఉద్దేశం వేరే ఉందని, తాను చెప్పిన ఈ మాటలను ప్రజలు ఇప్పటికీ నమ్ముతున్నారని అన్నారు. అంతకు ముందు హైదరాబాద్‌లోని ఫతేనగర్ డివిజన్‌లో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించి నాలుగు నెలలు దాటిందని, ఈ కాలంలో ఢిల్లీ వెళ్ళినప్పుడు తప్ప ప్రతిరోజు నియోజకవర్గంలోనే ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు.



# ఇదొక గుణపాఠం కావాలి



**ప్రజానావ, హైదరాబాద్:**

అడ్డు అదుపు లేకుండా తనపై ఆరోపణలు చేస్తున్నారని, రాజకీయ విమర్శల పేరుతో చౌకబారు ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తనపై చేస్తున్న వ్యక్తిగత విమర్శలకు ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన.. తన క్యారెక్టర్ పై నిరాధార ఆరోపణలు, పిరికిపందల్లాగా చేస్తున్న వ్యక్తిగత దాడులకు వ్యతిరేకంగా తాను దృఢమైన వైఖరిని తీసుకున్నానని స్పష్టం చేశారు. మంత్రి కొండా సురేఖ తన దురుద్దేశపూరితమైన, చౌకబారు వ్యాఖ్యలకు ఆమెపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేసినట్లు తెలిపారు. చాలా కాలంగా ఈ దాడులు, గుసగుసల ప్రచారాల ద్వారా క్యారెక్టర్ ను చులకన చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, సోషల్ మీడియాలో ఈ దాడులలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇకపై అలా జరగదని తేల్చి చెప్పారు. ప్రజాప్రతినిధిగా తాను ఎల్లప్పుడూ వ్యక్తిగత వివాదాల కంటే ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. కానీ ఇక నుంచి వీటిని అడ్డుకునేందుకు సమయం ఆసన్నమైందని తెలిపారు. రాజకీయ విమర్శల పేరుతో చౌకబారు వాక్‌చాతుర్యాన్ని ప్రచారం చేయవచ్చని భావించే వారికి ఈ వ్యాజ్యం ఒక గుణపాఠం అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

**శాంతి భద్రతలు అదుపు తప్పాయి...**

రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు. రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవటం, పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటంతోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకోనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు. పదేళ్లపాటు బుల్లెట్ వేగంతో పరుగులు పెట్టిన తెలంగాణకు మీ అసమర్థ, అవినీతి పాలనే శాపంగా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. తప్పులపై తప్పులు చేసి.. తీరా తగ్గిన ఆదాయంపై అధ్యయనం చేయాలని ఆదేశించడం.. ఇందుకోసం ఏకంగా ఇతర రాష్ట్రాలకు బృందాలను పంపించడం మీ అజ్ఞానానికి మరో సజీవ సాక్ష్యం అని విమర్శించారు. అందిన కాడికి దోచుకో.. బావమరిది, తమ్ముళ్ల తోటలో దాచుకో.. అనే మీ దోపిడీ విధానాలతోనే ఆర్థిక వృద్ధి బీటలు వారిందని కేటీఆర్ ఆగ్రహం వెలిబుచ్చారు.

# కేటీఆర్.. మీ వీడియోలు బయట పెట్టాలా?

**ప్రజానావ, హైదరాబాద్:**

హైడ్రాకు తాను సపోర్ట్ చేస్తున్నానని మూసీ పరివాహక ప్రాంతంలో ఇటీవల పర్యటించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తూ బీజేపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. హైడ్రా, మూసీ రివర్ ఇష్యూ ఒకటేనా అనేది అమెరికాలో చదువుకుని వచ్చానని చెబుతున్న కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ముందు తెలుసుకోవాలన్నారు. మంగళవారం అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గం గోల్నాక, కృష్ణా నగర్ ప్రాంతాల్లోని మూసీ పరివాహక ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మాజీ మంత్రి కృష్ణాయాదవ్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు తదితరులతో కలిసి రఘునందన్ రావు పర్యటించారు. అక్కడి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ ప్రజలను కన్ఫ్యూజ్ చేసి వారిని ఆందోళనల్లో నెడుతున్నారని దుయ్యబట్టారు. కేటీఆర్.. ఇక్కడ రాజకీయాలు మాట్లాడుతూ ఒకరిపై మరొకరు బురద జల్లుకునేందుకు ఇది సమయం, సందర్భం కాదు. చేతనైతే పేదల ప్రజల పక్షాన నిలబడదామన్నారు. అంతే తప్ప రఘునందన్ మద్దతుగా మాట్లాడంటూ లేనిపోనివి చెబితే మూసీ విషయంలో నువ్వు, నీఅయ్య మాట్లాడిన వీడియోలు బయటపెడితే సిగ్గుతో తల ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కాని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. మూసీకి మొదట మాట్లాడింది, మార్కింగ్ చేసిందే కాలేరు వెంకటేశ్ ఎమ్మెల్యే అయ్యాకేనన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీని శుద్ధి పేరుతో మార్కింగ్ లు చేసినప్పుడు కాలేరు వెంకటేశ్ ఏడ ఉన్నాడని ప్రశ్నించారు.



# నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

నేటి నుంచి మళ్ళీ కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగనుంది. రెండు విడతల్లో కొనసాగనున్న బహిరంగ విచారణలో పలువురు ఇంజనీర్లను, రిటైర్డు ఇంజనీర్లను, ఉన్నతాధికారులను విచారణకు పిలువాలని అధికారులను కాళేశ్వరం కమిషన్ ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్‌తో విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా విజిలెన్స్ రిపోర్ట్‌పై జస్టిస్ చంద్రఘోస్‌కు వివరణ ఇచ్చారు. ఫైనల్ రిపోర్ట్ ఇవ్వాలని విజిలెన్స్ డీజీకి కాళేశ్వరం కమిషన్ లేఖ రాసింది. అందులో భాగంగానే కమిషన్‌తో కొత్త కోట టీమ్ భేటీ అయింది. గత డీజీ సీవీ ఆనంద్ సైతం కమిషన్‌తో ఒకసారి సమావేశం అయ్యారు. కాళేశ్వరం కమిషన్‌కు కావాల్సిన డాక్యుమెంట్స్ ఇస్తామని విజిలెన్స్ డీజీ కొత్త కొట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

**కమిషన్ ముందుకు వారు కూడా...**

ఈ నెలాఖరు వరకు ఇంజనీర్లు, బ్యూరోక్రాట్ల విచారణ పూర్తి చేయాలనే ఆలోచనలో కాళేశ్వరం కమిషన్ ఉందని సమాచారం. ఇప్పటికే విచారణ చేసిన ఇంజనీర్లలోనూ పలువురుని మళ్ళీ కమిషన్ ప్రశ్నించనుంది. ఈ నెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగనుంది. కమిషన్‌కు అఫిడవిట్ దాఖలు చేసిన బీఆర్ఎస్ నేత వి.ప్రకాష్‌కు ఈ వారంలోనే బహిరంగ విచారణకు పిలువనుంది. ఈ నెలాఖరులోగా ఎన్డీఎస్ఏ, విజిలెన్స్‌లు తమ ఫైనల్ రిపోర్టులను కమిషన్ కు అందించనున్నాయి. ఈ క్రమంలో ఎన్డీఎస్ఏ, విజిలెన్స్, కాగ్ అధికారులను కూడా కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ చేయనుంది. ఈసారి వర్క్ ఏజెన్సీ ప్రతినిధులు, అకౌంట్స్ ప్రతినిధులను సైతం కమిషన్ ముందుకు రావాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. చివరగా ప్రజా ప్రతినిధులను బహిరంగ విచారణకు పిలవాలని కాళేశ్వరం కమిషన్ నిర్ణయం తీసుకుంది.





# భారీ వర్షా నికి బెంగళూరు అస్తవ్యస్తం

**బెంగళూరు:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రతరం కావడంతో పాటు తుఫానుగా మారింది. కర్ణాటక రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా బెంగళూరు పట్టణంలో సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో మహానగరం బెంగళూరు దక్షిణ ప్రాంతంలో అనేక కాలనీలు జలమయం అయ్యాయి. ఒక్కసారిగా వరద నీరు వచ్చి చేరడంతో యలహంకలోని కేంద్రీయ సదన్ పూర్తిగా జలమయం అయింది. వెంటనే రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక బృందాలు.. పడవల్లో వరద బాధితులను బయటకు తీసుకొచ్చారు. దీంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. కానీ వరదల ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో మాత్రం తీవ్రంగా ఆస్తి నష్టం జరిగిందని, ప్రధాన రహదారులు మొత్తం చెరువులను తలపిస్తుండటంతో.. జనజీవన స్తంభించి పోయిందని స్థానిక ప్రజలు సోషల్ మీడియా ద్వారా తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇదిలా ఉంటే అల్పపీడనం కాస్త తుఫానుగా మారడంతో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేయడంతో.. నగర ప్రజలు బిక్కు బిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రాజధాని బెంగుళూరులో కురుస్తున్న కుండపోత వర్షాలకు నిర్మాణంలో ఉన్న ఓ భవనం కూలిపోయింది. దీంతో భవన శిథిలాల కింద 17 మంది చిక్కుకున్నట్టు అధికారులు వెల్లడించారు. బెంగుళూరులోని బాబుసపల్య ప్రాంతంలో సాయంత్రం 4 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక, పోలీస్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల్లో చిక్కుకున్న వారిలో ముగ్గురిని రక్షించి ఆసుపత్రికి తరలించారు. మిగతా వారికోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రాలేదు

**ప్రజానావ, హైదరాబాద్:**

విద్యుత్ చార్జీల అంశంపై మాజీ మంత్రి కేటీఆర్ ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన ఓ జోకర్ అంటూ విమర్శించారు. స్పీకర్ ఛాంబర్, మండలి భవనం మరమ్మతులపై మంత్రులు సమీక్ష చేపట్టారు. ఈ సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్‌లు రామచంద్ర నాయక్, ఆది శ్రీనివాస్, రహదారులు భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఇప్పటివరకు జరిగిన పనులపై స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు రివ్యూ చేశారు. త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బడ్జెట్ సమావేశాల నాటికి మరమ్మతులు పూర్తి చేసి అప్పగించాలని సూచించారు. దాదాపు గంటన్నరపాటు ఈ సమావేశం కొనసాగింది. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. రూ. 49 కోట్ల అంచనాతో ఆఘాఖాన్ ట్రస్ట్ అసెంబ్లీని రెనోవేట్ చేస్తుందన్నారు. 3 నెలల్లో పూర్తి చేయాలని సీఎంకు చెప్పమని చెప్పారు. నిజాం తరహాలో ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నారని, పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వం : మంత్రి పొన్నం ప్రభాకర్**

ఇప్పుడు అసెంబ్లీ నుండి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వెహికిల్‌లో సీఎం మంత్రులు వెళ్లాల్సి వస్తుంది.. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. బాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. గూగుల్ మ్యాపుల్లోనే కేటీఆర్ అధ్యయనం చేయకుండా ఫారిన్ టూర్‌లు ఎందుకు చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు.






# కామన్వెల్త్ నుంచి హాకీ, క్రికెట్ ఔట్

**గ్లాస్గో:**

స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ క్రీడల నుంచి హాకీ, రెజ్లింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, స్క్వాష్, షూటింగ్, నెట్ బాల్, రోడ్ రేసింగ్‌ను తొలగించారు. ఈ మేరకు కామన్వెల్త్ క్రీడల సమాఖ్య ప్రకటన చేసింది. 2022 క్రీడల్లో (బర్మింగ్‌హామ్) 19 ఈవెంట్‌లను నిర్వహించారు. అయితే, ఖర్చులను తగ్గించుకోవడానికి ఈ సారి 10 ఈవెంట్‌లను మాత్రమే నిర్వహించాలని నిర్ణయించారు. నాలుగేళ్లకొసారి జరిగే కామన్వెల్త్ క్రీడలు 2026లో గ్లాస్గో నగరంలో జరగనున్నాయి. వచ్చే ఏడాది జులై 23 నుంచి ఆగస్టు 2 వరకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నారు. ఈ నిర్ణయం భారత్‌కు ఒకరకంగా ఇబ్బందికరమే. ఎందుకంటే హాకీ, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, క్రికెట్, షూటింగ్‌లో భారత్‌కు పతకాలు వచ్చే ఛాన్స్ ఉండేది. ఇప్పుడు ఆ క్రీడాంశాలను తొలగించడంతో వాటి సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశముంది. 2022 కామన్వెల్త్ క్రీడల్లో భారత్ మొత్తం 61 పతకాలతో నాలుగో స్థానంలో నిలిచింది. ఇందులో 22 స్వర్ణాలు, 16 రజతాలు, 23 కాంస్యాలున్నాయి. రెజ్లింగ్‌లో అత్యధికంగా 12 పతకాలు రాగా.. వెయిట్ లిఫ్టింగ్‌లో 10 వచ్చాయి. వాస్తవానికి వచ్చే కామన్వెల్త్ క్రీడలు ఆస్ట్రేలియాలోని విక్టోరియాలో జరగాల్సింది. కానీ ఖర్చులు పెరగడంతో విక్టోరియా ఆతిథ్య హక్కులను వదులుకుంది. దీంతో టోర్నీ నిర్వహణకు స్కాట్లాండ్ ముందుకొచ్చింది.

# ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

రైతులు దళారులు నమ్మి మోసపోవద్దు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

జిల్లా వ్యాప్తంగా 497 కొనుగోలు కేంద్రాలు

ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజానావ, మెదక్ బ్యూరో:**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వానాకాలం సీజన్ (202425) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా కుల్చారం మండలం రంగంపేట గ్రామంలో ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఫ్యాక్స్, ఐకెపి, మార్కెటింగ్, శాఖల ద్వారా 497 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు ఇప్పటి వరకు వరకు (255) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. మిగిలిన సెంటర్స్ పూర్తి స్థాయిలో రాబోవు రోజుల్లో రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రైతులు కాయ కష్టం చేసి అహర్నిశలు కష్టపడి వరి పంటను పండిస్తారని, రైతుకు భరోసా కల్పిస్తూ మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసు



కుంటున్నామని రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు. ఈ రిజిస్టర్ లలో రైతు పేరు, ఫోన్ నంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి ఒఎన్(ఇ - కోర్సు) 1, 2, 3, 4 అని, సన్న రకానికి ఒఎన్(ఎస్ - సన్నాలు) 1, 2, 3, 4 అని ఇలా కోడ్‌ను కేటాయించామన్నారు. ఈ కోడ్ ను ప్రతి ధాన్యం బస్తాలపై ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని, దొడ్డు రకానికి పచ్చ దారం, సన్న రకానికి ఎర్ర దారం ఉండాలని, ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి సారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ బోనస్ 48 గంటల్లో (రెండు రోజుల్లో) రైతుల అకౌంట్ లలోకి జమ అవుతుందన్నారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 2320, దొడ్డు రకం 2,300 ధర నిర్ణయించినందని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో వాతావరణ అసమతుల్యతను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా టార్పాలిన్లు, అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. మెదక్ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లర్ నుంచి 28 లక్షల గన్ని బ్యాగ్స్, గోడౌన్స్ నుంచి 3 లక్షల నూతన గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉంచామన్నారు. ఇంకా కొనుగోలు కేంద్రాలకు అవసమయ్యే గన్ని బ్యాగ్స్ కొరకు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ప్రణాళిక బద్ధంగా అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

తపస్ మెదక్ మండల అధ్యకులు మెరుగు నరేందర్

**ప్రజానావ, మెదక్:**

తపస్ ఆధ్వర్యంలో మెదక్ మండలంలోని వివిధ పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ మండల అధ్యకులు మెరుగు నరేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన 5 పెండింగ్ డీఏ లను, పీఆర్సిని వెంటనే ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు, స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు కేటాయించాలని, జీపీఎఫ్, సాలెండర్, మెడికల్, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాయిని సత్యనారాయణ, మాధవ రెడ్డి, రఫత్ సుల్తానా, ఆది రవి, శంకర్ రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, శేఖర్, రీటా, లలిత, యేసు మణి, స్టెల్లా, క్రిస్టియన, జ్వాలా తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**ప్రజానావ, దౌల్తాబాద్:**

నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అనారోగ్యంతో బాధపడినప్పుడు కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కూడా వైద్యం చేయించుకోవడానికి అవకాశం ఉంటుందని మెదక్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయని చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన తుప్పతి మంగమ్మ రూ.60 వేల సీఎం సహాయనిది చెక్కును అందజేయడం జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో నడిచినట్లని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ దౌల్తాబాద్ మండల ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు బండారు దేవేందర్, ఇందుప్రియాల్ తాజా మాజీ ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, గజ్వేల్ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో కరెంట్ షాక్

నలుగురు విద్యార్థినులకు గాయాలు

ప్రైవేట్ ఆస్పత్రికి తరలింపు







**ప్రజానావ, మెదక్:**

విద్యుత్ షాక్ తగిలి నలుగురు విద్యార్థినులకు గాయాలైన ఘటన హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతి రావ్ పూలే గురుకుల పాఠశాల లో మంగళవారం ఉదయం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. జిల్లా స్థాయి గురుకుల క్రీడా పోటీలకు గురుకుల పాఠశాల వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా స్పోర్ట్స్ ఫ్లాగ్ ఏర్పాటు చేస్తున్న క్రమంలో ఇనుప రాడ్ విద్యుత్ తీగలకు తాకింది. దీంతో రాడ్ పట్టుకున్న రజిత, వసంత, అనుష్క, గాయత్రి ల చేతులకు షాక్ కొట్టింది. దీంతో వెంటనే వారిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చేతులకు గాయాలైనట్లు తెలిపారు. రజిత ఇంటర్ చదువుతుండగా మిగతా విద్యార్థినిలు పదో తరగతి వారు ఉన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. విద్యుత్ గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మెదక్ ఆర్డీవో రమాదేవి పరామర్శించారు. ప్రమాదంపై అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.



# ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**ప్రజానావ, చిన్నశంకరంపేట:**

చిన్నశంకరంపేట మండలం బాగిర్తిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సూళ్ల దయానంద్ యాదవ్ కుటుంబ సభ్యులు నిర్మించిన ఆలయంలో శ్రీరేణుకా ఎల్లమ్మ దేవిని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ అకాలవర్షాలతో పంటలు నష్టపోతున్నాయని, ఈ పంటలను కాపాడాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ఈ గ్రామ ప్రజలతో పాటు పరిసరమైన ప్రజలంతా కూడా సంతోషంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆమె అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూళ్ల దయానంద్ యాదవ్, చిన్న శంకరంపేట సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి, చందంపేట సొసైటీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు కోల్కూరి లక్ష్మారెడ్డి, అయ్యవారి లక్ష్మణ్, సూరారం మాజీ సర్పంచ్ చిలుక నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, బాగా రెడ్డి, రవీందర్ రెడ్డి, చాకలి చంద్రం, వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు..



**ప్రజానావ, మెదక్:**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రం లో పలు వార్డుల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైరి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో యువకులు, పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, హవేలీ ఘన్పూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి, బీజేవైఎం నాయకులు సాయి, సన్నీ, చాట్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

తపస్ జిల్లా కార్యదర్శి అల్లం ఆంజనేయులు

**ప్రజానావ, చిన్నశంకరంపేట:**

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్న భోజన సమయంలో చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా కార్యదర్శి అల్లం ఆంజనేయులు మాట్లాడుతూ జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా బాధ్యులు మాధవి, మంగ రాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో 130 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**ప్రజానావ, వికారాబాద్:**

ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. వానా కాలం 2024 -25 సంవత్సరానికి గాను వికారాబాద్ జిల్లాలో ధాన్యం సేకరణ విషయమై సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్ గ్రేడ్ -ఏ రకానికి రూ.2320/ సాధారణ రకానికి రూ.2300, సన్న రకానికి అదనంగా రూ.500 చెల్లించడం జరుగుతుందని, కొనుగోళ్ళు కేంద్రాల వారు సన్న రకం ధాన్యం గుర్తించడంలో ఏఈవో, ఏవో వ్యవసాయ అధికారుల సహకారం తెసుకోవాలన్నారు. కొనుగొలు కేంద్రాల్లో సన్నధాన్యం, దొడ్డు దాన్యం వేరు వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రంలో సన్నదాన్యం నింపు గొనె సంచులకు ఎర్రదారంతో కుట్టి వేయాలని, ఎస్ అనే అక్షరం ముద్రించాలని, దొడ్డు దాన్యం నింపు గొనె సంచులకు ఆకుపచ్చ దారంతో కుట్టి వేయాలని, సన్న ధాన్యం దొడ్డు దాన్యం వేర్వేరు లారీలలో నింపి రైస్ మిల్లులకు రవాణా చేయాలని, జిల్లాలో మొత్తం 130 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో 18 సన్నరకం ధన్యం కొనుగోలు కేంద్రాలు, మిగతావి దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రెండు ఒకే కేంద్రం లో కొనుగోలు చేయడం కుదరదన్నారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వరి సేకరణ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, అదేవిధంగా గోనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ వరి దాన్యం సేకరణ జరగాలన్నారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం, దొడ్డు రకం ఏ విధంగా గుర్తించాలనే విధానం అవగాహన కల్పించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్‌డీవో శ్రీనివాస్, డీసీఎస్‌వో మోహన్‌బాబు, డీఎంసీఎస్ అధికారిని విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సారంగ పాని, డీసీవో నాగలిం





# చట్టాలపై అవగాహన అవసరం

## దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్‌దీప్

**ప్రజానావ, దౌల్తాబాద్:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ ఓపెన్ హౌస్ నిర్వహించి పోలీస్ స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మోటారు, వాహనాల చట్టం, ట్రాఫిక్ నిబంధనలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, పోలీస్ స్టేషన్ పనితీరుపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ లో ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం గురించి, స్టేషన్ రిసెప్షన్,రికార్డులు, స్టేషన్ రైటర్, టెలికాన్ఫరెన్స్, ఆన్ లైన్ ఎఫ్ఐఆర్, విహెచ్ఎఫ్ సెట్, ఈ చాలన్, టీఎస్ కాప్, ఆయుధాల గురించి సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరు చట్టాలు, సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది. పోలీసులు ఉపయోగిస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.18 సంవత్సరాల వయసులోపు పిల్లలు వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలు ప్రజలందరు పాటించాలని పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అని, చట్టాన్ని ఎవరి చేతిలో తీసుకోవద్దని తెలిపారు. అలాగే గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు యువత బానిసలు కావద్దని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక పనులు నిర్వహిస్తే శిక్ష అర్హులని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**ప్రజానావ, దౌల్తాబాద్:**

మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడం కోసం ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెడుతుందని దౌల్తాబాద్ ఏపీఎం యాదగిరి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో మహిళా సంఘాల సభ్యులకు అసిలు జాతి నాటుకోడి పిల్లలను పంపించేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలంలో మహిళ సంఘాల సభ్యులకు 1450 అసిలి జాతి నాటు కోడి పిల్లల పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళ సంఘ సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వారి కుటుంబ ఆదాయాన్ని పెంచడం కోసం నాటు పెరటి కోళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కోడి పిల్లలకు, వ్యాక్సినేషన్ టీకాలు పూర్తి చేయించి ఆరు వారాల కోడి పిల్లలను మహిళ సంఘాల సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కోడి పిల్లలను జాగ్రత్తగా పెంచి పోషించుకొని మద్దతు ధరకు విక్రయించుకోవడం ద్వారా మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించవచ్చున్నారు. ఇలాంటి అవకాశాన్ని మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోడి పిల్లలు ఇంకా అవసరమున్న వారు. గ్రామ సంఘం వివోఏల వద్ద వివరాలు తెలిపి పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, నాగరాజు, లక్ష్మణ్, సునీత, బాలరాజు, వైకుంఠం, వివోఏలు, మహిళ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి

**ప్రజానావ, చిన్న శంకరంపేట:**

అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని వర్షం కారణంగా నేలకొరిగిన పంటకు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు, చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది తడిసిన ధాన్యాన్ని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి పరిశీలించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ అకాల వర్షానికి తడిచి ముద్దైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని, రైతులకు రైతు భరోసా కింద ₹7500 చెల్లిస్తానన్న ప్రభుత్వం ఇప్పటికి ఆ ఊసే ఎత్తకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు, ఎన్నికల సమయంలో సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తా అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్ల లోనే కొరివి పెట్టడం పద్ధతి కాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఒక కళ్యాణానికి కూడా తులం బంగారం ఇవ్వలేకపోయిందని మహిళలకు నెలకు 2500 ఇస్తానని ఆశ చూపి నేడు గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆశను అడిఆశ చేసిందని ఆమే దుయ్యబట్టారు, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులను ఆదుకోవాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి, చైర్మన్ సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాగా రెడ్డి, అయ్యోరి లక్ష్మణ్, నాగరాజు, గోవర్ధన్ రెడ్డి, దయానంద్ ,బిక్షపతి, ప్రభాకర్ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**ప్రజానావ, చిన్న శంకరంపేట:**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెదక్ జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా ఆరోగ్య కేంద్రంలోని వార్డు, ల్యాబ్, ఒపీ రూమ్‌ను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పీహెచ్‌సీలోని రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కేంద్రానికి స్పెషలిస్ట్ (నిపుణత పొందిన) వైద్యులను పంపి రోగులకు వారి ద్వారా చికిత్స అందజేస్తామని తెలిపారు. మొదట పీహెచ్‌సీకి వచ్చే రోగులను వైద్యాధికారి పరిశీలించి ఆ రోగిని స్పెషలిస్ట్ దగ్గరికి పంపించాలని తెలిపారు. ఆ స్పెషలిస్ట్ రోగులను పరిశీలించి తగు వైద్యం అందిస్తాడని తెలిపారు.స్పెషలిస్ట్ మన పి హెచ్ కి పంపించే తేదీలను త్వరలో తెలుపుతామని చెప్పారు.స్పెషలిస్ట్ వైద్యులు వారికి ఇచ్చిన తేదీలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ తో పాటు డాక్టర్ నవీన్, వైద్యాధికారి సాయి సింధు, సీహెచ్‌వో యాదగిరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

## మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



**ప్రజానావ, శామీర్‌పేట:**

ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో వరమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామానికి చెందిన రజిని అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందింది. ఆస్పత్రి ఖర్చులకోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.42 వేలు మంజూరయ్యాయి. చెక్కును మంగళవారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ముక్కెర్ల సంజీవ్ యాదవ్, మూడుచింతలపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, శామీర్ పేట్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంగ వెంకట్‌రెడ్డిలు బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం





**ప్రజానావ, శామీర్‌పేట:**

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఆలయం తరఫున గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా మండలం కేంద్రం శామీర్ పేట కు చెందిన కుమావత్ విష్ణు కాంతా దేవి దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి 1 క్వింటాల్ 25 కేజీల బియ్యం అందజేశారు. వివిధ గ్రామాల భక్తులు మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# తీరు మారని రాహుల్

**వరుస అవకాశాలు లభిస్తున్నా ఫలితం శూన్యం**



**న్యూఢిల్లీ:** టీమిండియా కీలక ఆటగాళ్లలో కెఎల్ రాహుల్ ఒకడు. అత్యంత ప్రతిభావంతుడైన బ్యాటర్‌గా అతనికి పేరుంది. ఫార్మాట్ ఏదైనా మెరుగైన బ్యాటింగ్ కనబరచడం రాహుల్ ప్రత్యేకత. ఓపెనర్‌గా, వికెట్ కీపర్‌గా, టాప్ ఆర్డర్ బ్యాటర్‌గా టీమిండియాపై తనదైన ముద్ర వేశాడు. చాలా సిరీస్‌లలో భారత జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. అయితే వరుస గాయాలతో రాహుల్ కెరీర్ క్లిష్టంగా మారింది. ఫామ్‌లో ఉన్న సమయంలో గాయాలు వెంటాడడంతో చాలా రోజుల పాటు జాతీయ జట్టుకు దూరంగా ఉండాల్సి వచ్చింది. దీనికి తోడు పలువురు యువ ఆటగాళ్లు టీమిండియాలో చోటు కోసం తహతహలాడుతున్నారు. ఇలాంటి స్థితిలో జట్టులో స్థానం పొందడం రాహుల్‌కు క్లిష్టంగా మారింది. అయినా జట్టు యాజమాన్యం మాత్రం రాహుల్‌పై పూర్తి నమ్మకం ఉంచింది. అతనికి పలు సిరీస్‌లలో అవకాశాలను ఇచ్చింది. ఇటీవల ముగిసిన బంగ్లాదేశ్ సిరీస్‌లోనూ రాహుల్‌కు ఛాన్స్ దక్కింది. కానీ రాహుల్ మాత్రం తనకు లభించిన సువర్ణ అవకాశాలను చేజేతులా జారవిడుచుకుంటున్నాడు. వరుస అవకాశాలు లభిస్తున్నా దాన్ని తనకు అనుకూలంగా మార్చుకోలేక పోతున్నాడు. యువ ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్ తదితరులు మెరుగైన బ్యాటింగ్‌తో జట్టులో స్థానాన్ని పదిలం చేసుకుంటుంటే రాహుల్ మాత్రం తన బ్యాటింగ్‌ను మెరుగుపరుచుకోలేక పోతున్నాడు. తాజాగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో రాహుల్ రెండు ఇన్నింగ్స్‌లలోనూ విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఖాతా కూడా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. సత్తా చాటేందుకు మంచి ఛాన్స్ లభించినా దాన్ని వృథా చేసుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా విఫలమయ్యాడు. ఈసారి కూడా అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఈసారి మెరుగ్గా రాణించి ఉంటే రాహుల్ స్థానం జట్టులో సుస్థిరమయ్యేది. కానీ అతను మాత్రం రెండో ఇన్నింగ్స్‌లోనూ తేలిపోయాడు. కివీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొలేక పోయాడు. జట్టు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడంలో విఫలమయ్యాడు.

**మరో ఛాన్స్ కష్టమేనా..**

వరుస వైఫల్యాలు చవిచూస్తున్న రాహుల్‌కు మరో ఛాన్స్ లభిస్తుందా అనేది సందేహంగా మారింది. ఇప్పటికే పలు అవకాశాలు ఇచ్చిన జట్టు యాజమాన్యం ఇకపై అతన్ని దూరంగా ఉంచాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఇదే జరిగితే రాహుల్ కెరీర్ ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఒకవేళ రెండో టెస్టులో ఆడే ఛాన్స్ లభిస్తే దాన్ని రాహుల్ అదృష్టంగానే భావించాలి. తానెంటో నిరూపించాల్సిన బాధ్యత రాహుల్‌పై ఉంటుంది. అందులో అతను ఎంత వరకు సఫలమవుతాడో వేచి చూడాల్సిందే.


# కష్టాల్లో బంగ్లాదేశ్

**పట్టుబిగించిన సౌతాఫ్రికా**



**ఢాకా:** సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో ఆతిథ్య బంగ్లాదేశ్ కష్టాల్లో చిక్కుకుంది. 202 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ చేపట్టిన బంగ్లాదేశ్ మంగళవారం ఆట ముగిసే సమయానికి 3 వికెట్లకు 101 పరుగులు చేసింది. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని దాటాలంటే బంగ్లా మరో 101 పరుగులు చేయాలి. రెండో ఇన్నింగ్స్ చేపట్టిన బంగ్లాకు ఆరంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. ఓపెనర్ షద్మన్ ఇస్లామ్ (1), వన్‌డౌన్‌లో వచ్చిన మోమినుల్ హక్ (0) విఫలమయ్యారు. ఈ రెండు వికెట్లను రబడా పడగొట్టాడు. దీంతో బంగ్లా 4 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయి కష్టాల్లో చిక్కుకుంది. ఈ దశలో కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటోతో కలిసి మరో ఓపెనర్ మహ్మదుల్ హసన్ జాయ్ ఇన్నింగ్స్‌ను కుదుట పరిచాడు. ఇద్దరు జాగ్రత్తగా ఆడుతూ స్కోరును ముందుకు తీసుకెళ్లారు. ఇదే క్రమంలో మూడో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. కానీ కుదురుగా ఆడుతున్న కెప్టెన్ నజ్ముల్‌ను కేశవ్ మహారాజ్ వెనక్కి పంపాడు. నజ్ముల్ రెండు ఫోర్లు, ఒక సిక్స్‌తో 23 పరుగులు చేశాడు. ఇక రెండో రోజు ఆట నిలిపి వేసే సమయానికి హసన్ జాయ్ 80 బంతుల్లో ఐదు ఫోర్లతో 38 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. అతనికి సీనియర్ ఆటగాడు ముష్ఫికుర్ రహీం అండగా నిలిచాడు. ధాటిగా ఆడిన రహీం 26 బంతుల్లోనే 3 ఫోర్లతో అజేయంగా 31 పరుగులు చేశాడు. అంతకుముందు సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌటైంది. వికెట్ కీపర్ కైల్ వెర్రిన్నె అద్భుత సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. బంగ్లా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న కైల్ 144 బంతుల్లో 8 ఫోర్లు, రెండు సిక్సర్లతో 114 పరుగులు చేశాడు. అతనికి వియాన్ ముల్డర్ (54), డేన్ పిడెట్ (32) అండగా నిలిచారు. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లామ్ ఐదు, హసన్ మహమూద్ మూడు, మెహదీ హసన్ రెండు వికెట్లను పడగొట్టారు. కాగా, బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో 106 పరుగులకే కుప్పకూలింది.

## మరో భీష్ముడు



తాను రైతు శాస్త్రవేత్త
హరిత విప్లవ పితా
భరతమాత సుతునకు సదా ప్రణతులు

ఓడ నుండి నోటికి కాదు
మేధ నుండి ఇంటిలో
ధాన్యరాశి నింపిన వాడు
ఆకలి పై పోరు సలిపిన వాడు

సరికొత్త వంగడాలతో
దరిద్రాన్ని తరిమిన ధీమంతుడు
భూమిని నమ్మినవాడు
ధరణి నుండి సంపదను
వెలికి తీసి లోకానికి అందించినవాడు

దేశాలకు వ్యవసాయమే
ముఖ్యమని ప్రవచించినవాడు
మనిషికి అన్నమే ఆయుష్షు
అని ప్రబోధించినవాడు

ఆ వెనుకే రాజకీయమని
ఢంకా మ్రోగించినవాడు
విశ్వ శాస్త్రవేత్తలతో నేస్తమైనవాడు
శశాస్త్రీయంగా వ్యవసాయానికి
మెరుగులు దిద్దిన వాడు

కర్షకులకు బాసటగా నిలిచిన వాడు
రకరకాల పంటలతో
కడుపు మంటలు ఆర్పిన దేవుడు
దేశ భాగ్యమును పెంచి పంచినవాడు

భారత వ్యవసాయ రంగం
ప్రగతిశీల దిశగా ఎదగడానికి మూల
పురుషుడు మన కళ్ళు తెరిపించి తాను 98 వ
వడిలో దివి కేగిన మన చెన్నైయం యస్
స్వామినాథన్ మరో భీష్ముడు

**రచన నమిలకొండ నాగేశ్వర్ రావు**
**8688553470 మేడ్చల్**

# పీహెచ్‌సీని ప్రారంభానికి సిద్ధం చేయాలి

**ప్రజానావ, చందుర్తి / రుద్రంగి:**



చందుర్తి మండల కేంద్రంలో పీ హెచ్ సీ నూతన భవన తుది దశ పనులు పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తిలో రూ. 1 కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టగా, కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవనంలోని అన్ని గదులు, ఆవరణను పరిశీలించారు. దవాఖాన ఆవరణను మొత్తం శుభ్రం చేయించాలని ఎంపీడీఓను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భవనంలో తుది దశ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పాత భవనం నుంచి నూతన భవనంలోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యాధికారి సంపత్ కు సూచించారు.

**విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలి**

విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని టీచర్లను కలెక్టర్ ఆదేశించారు. రుద్రంగిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. వారిని వివిధ సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. అనంతరం కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. ఈరోజు మెనూ ప్రకారం ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాలయానికి ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ కు విద్యాలయం బాధ్యులు విన్నవించారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ రమేష్ కుమార్, టీచర్ వనిత తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రుటిని సకాలంలో పూర్తి చేయాలి

**ప్రజానావ, సిరిసిల్ల:**



జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణ ప్రాంతాలు, ఇతర గ్రామీణ ప్రాంతాలలో వచ్చిన మొత్తం 42,942 ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకుంటూ పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల పై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని ప్రక్రియ 4 దశలలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తూ అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ ,నాలా,చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలో వస్తుందో లేదో చెక్ చేసి ధ్రువీకరించాలని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ లెవల్ సర్వే ధృవీకరణ ప్రక్రియ దరఖాస్తులు యాక్సెప్ట్ లేదా రిజెక్ట్ పక్కాగా జరగాలని అన్నారు. మొదటి దశలో ధ్రువీకరణ పూర్తి చేసుకున్న దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదించాలని, ఎల్.ఆర్.ఎస్ క్రింద భూముల క్రమబద్ధీకరణకు జనరేట్ ఐన ఫీజు వివరాలు దరఖాస్తుదారులకు తెలియజేసి త్వరగా చెల్లించేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి మండలం పరిధిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను అధికారులు నిర్దేశిత సమయంలోగా ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఇన్చార్జి డీపీఓ శేషాద్రి,ఇరిగేషన్ ఈ.ఈ అమరేందర్ రెడ్డి , సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలి బేగ్, సంపత్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ,ఎం.పి.ఓ.లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గురుకులాల వ్యవస్థాపకుడు శంకరన్ సేవలు
# మరువలేనివి

**ప్రజానావ, బెజ్జంకి :**

బెజ్జంకి మండల కేంద్రములో స్వేరోస్ నెట్వర్క్స్ జిల్లా అధ్యక్షులు ఉప్పులేటి బాబు గారి అధ్వర్యంలో మాజీ గురుకుల సెక్రటరీ మరియు గురుకులాల వ్యవస్థాపకుడు ఎస్.ఆర్ శంకరన్ (ఐఏఎస్) గారి 90వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గురుకులాల వ్యవస్థాపకులుగా బడుగు బలహీన వర్గాలకు కోసం ఆయన చేసిన సేవలు మననమం చేసుకున్నారు. మండల కేంద్రములోని బర్ల శంకర్, బిగుల్ల మోహన్, కాంపెల్లి నరేష్,ఉప్పులేటి శ్రీనివాస్,బెజ్జంకి శ్రీనివాస్, బెజ్జంకి రాజేందర్,జనగాం శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**ప్రజానావ, చిగురుమామిడి:**




పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ లో ఈనెల 23న బుధవారం 11గంటలకు నిర్వహించే రక్తదాన శిబిరంను విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్ఐ బండి రాజేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై బండి రాజేష్ మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమంలో చిగురుమామిడి మండలంలోని యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎస్సై కోరారు.రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలనే కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని రక్షించే వారు అవుతామని,నిత్యం ఎంతోమంది రక్తం దొరకక తను చాలిస్తున్నారని ప్రతి ఒక్కరు ఏడాదిలో రెండు సార్లు రక్తదానం చేసి ప్రాణం పోద్దామని చెప్పారు.రక్తదానం చేసే యువతకు ఉదయం 9గంటలకు చిగురుమామిడి పోలీస్ స్టేషన్ వద్ద ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు ఎస్ఐ వివరించారు.రక్తదానం చేసిన యువతకు ప్రశంసపత్రాలను ఉన్నత అధికారులచే అందించడం జరుగుతుందన్నారు.

# అంగన్ వాడీ 5 సెంటర్లో కుళ్లిన కోడిగుడ్ల పంపిణీ

**ప్రజానావ,ముస్తాబాద్:**

ప్రభుత్వం గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గుడ్లను సరఫరా చేస్తున్నారు.కానీ కాంట్రాక్టర్ల కక్కుర్తో అధికారుల పర్యవేక్షణ లోపం కారణమో కుళ్ళిన గుడ్లు, చిన్న సైజు ఉన్న గుడ్లను సరఫరా చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో అంగన్ వాడి 5 సెంటర్లో పిల్లలకు పంపిణీ చేసే గుడ్లు కుళ్ళిపోయి, పురుగులు ఉన్న గుడ్లను చూసి చిన్నపిల్లల తల్లిదండ్రులు ఆశ్చర్యానికి గురయ్యారు. పిల్లల తల్లిదండ్రులు గ్రామ యువకులకు సమాచారం అందించగా గ్రామ యువకులు అంగన్వాడి కేంద్రానికి వచ్చి టీచర్ ని నిలదీయగా ఈనెల 19వ తారీకు గుడ్లు అంగన్వాడి కేంద్రానికి వచ్చాయని ఆ రోజు నుండే పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గుడ్లు వచ్చిన మూడు రోజులకే కుళ్ళిపోవడం ఏంటని అంగన్వాడి సూపర్వైజర్ అంజలి ని అడగగా గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీపై చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కోల కృష్ణ మాట్లాడుతూ గుడ్లు వచ్చిన మూడు రోజులకే గుడ్లు కూలిపోవడం పురుగులు రావడం ఏమిటని 4050 గ్రాములు ఉండాల్సిన గుడ్డు 20 గ్రాములు చిన్న సైజులో ఉందని అన్నారు. గతంలో కొన్ని సెంటర్ లలో కూడా ఇలాగే కుళ్ళిన కోడిగుడ్లు వచ్చాయని వీటిపై అధికారులు దృష్టి సారించి గుడ్లు పంపిణీ చేసే ఏజెన్సీ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోల కృష్ణ, కిట్టు, రాజేంద్ర చారి తదితరులున్నారు.

# అమ్మ భాషలో ఆణిముత్యాలు

**ప్రజానావ, కరీంనగర్:**




పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీలేదని నిరూపిస్తున్నారు ఈ అక్కాచెల్లెళ్లు.. తండ్రి ఆశయం మేరకు తెలుగుపై మక్కువ పెంచుకున్న వీరు ఒకేసారి డాక్టరేట్ సాధించి ప్రశంసలు అందుకుంటున్నారు. మెట్‌పల్లి పట్టణంలోని బుక్కవాడకు చెందిన వైద్యుడు వేముల శ్రీనివాస్‌సాయిసుధ దంపతుల కుమార్తెలు శరణ్య, హర్షితకు చిన్నప్పటి నుంచే తెలుగు భాషపై మక్కువ. హైదరాబాద్‌లోని కేంద్రియ విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగు టాపర్స్‌గా నిలిచి శరణ్య, హర్షిత బంగారు పతకాలు సాధించారు. ఇటీవల గవర్నర్ చేతుల మీదుగా తెలుగులో ఒకేసారి డాక్టరేట్ అందుకున్నారు. డిగ్రీ కళాశాల అధ్యాపకురాళ్లుగా ఒకేసారి ఉద్యోగాలు సాధించిన వీరు ప్రొఫెసర్లు కావడమే తమ లక్ష్యమంటున్నారు.

శరణ్య 1 నుంచి 10వ తరగతి వరకు మెట్‌పల్లిలో, ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహ సంస్కృతాంధ్ర కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదివి 5 ఏళ్ల పాటు మొదటి ర్యాంకు సాధించారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో మొదటి స్థానం సాధించి మెరిట్ బంగారు పతకం, డిగ్రీ స్థాయిలో సంస్కృతంలో అత్యధిక మార్కులు పొంది రెండో బంగారు పతకం సొంతం చేసుకున్నారు. హైదరాబాద్ కేంద్రియ విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగులో నాలుగు సెమిస్టర్లలో మొదటి స్థానంలో నిలిచి విశ్వవిద్యాలయం పరిధిలో ఉమెన్ టాపర్‌గా నిలిచి 2013లో అప్పటి గవర్నర్ చేతుల మీదుగా మెరిట్ బంగారు పతకం అందుకున్నారు. తెలుగుశాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లల మర్రి రాములు వద్ద శ్రీనాథుని కవితా ప్రస్థానం సమగ్ర పరిశీలన అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేయడంతోపాటు కవితలు, పాటలు రాసి అవార్డులు అందుకున్నారు. పలు టీవీ ఛానళ్లలో తెలుగుపై చర్చా కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు జాతీయ సదస్సుల్లో పత్ర సమర్పణ చేశారు. 2019లో గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా ఉద్యోగం సాధించిన ఆమె ఇటీవల గవర్నర్ చేతుల మీదుగా తెలుగులో డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

హర్షిత 10వ తరగతి వరకు మెట్‌పల్లిలో చదివి మండల టాపర్‌గా నిలిచి ఐఐఐటీ బాసరలో సీటు సాధించారు. తెలుగు భాషపై మక్కువతో ఐఐఐటీ సీటును వదిలేసి అక్క నడిచిన మార్గంలోనే ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహ సంస్కృతాంధ్ర కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదివి టాపర్‌గా నిలిచారు. హైదరాబాద్ కేంద్రియ విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగులో నాలుగు సెమిస్టర్లలో టాపర్‌గా నిలిచి 2016లో మూడు మెరిట్ మెడల్‌స్‌ని కైవసం చేసుకున్నారు. ఇదే విశ్వవిద్యాలయంలో సాహిత్య వ్యాసాలు విమర్శనాత్మక అధ్యయనం అనే అంశంపై ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు వద్ద పీహెచ్‌డీ పూర్తి చేశారు. 2019లో తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా ఉద్యోగం సాధించిన ఆమె తాజాగా తెలుగులో గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా తీసుకున్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్ పాస్‌ల అందజేత



**ప్రజానావ, సైదాపూర్:**

పేదలకు ఆపదలో అండగా నేనున్నానంటూ ముందుకు వస్తూ తనకు తోచిన సహాయం అందజేస్తూ సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఉడిగే రాజశేఖర్ దంపతులు ముందుకు వచ్చి వికలాంగులకు ఉచిత బస్సు పాస్ లను అందజేశారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దేనపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో సోమవారం ఉడిగే విజయ రాజశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా వచ్చిన హుజురాబాద్ డిఎమ్ చేతులమీదుగా దివ్యంగులకి ఉచిత బస్ పాస్ లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా వచ్చిన హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ దివ్యంగులు ఆర్టీసీ ఉచిత బస్ పాస్లు వినియోగించుకోవాలన్నారు.ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం అని,ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం వల్ల తక్కువ ఖర్చుతో ప్రయాణం చేయవచ్చునని, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం,పర్యావరణం కాలుష్యం తగ్గుతుందని అన్నారు. ఉడిగే రాజశేఖర్ దంపతులు భవిష్యత్తులో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, మాజీ సర్పంచి తాటిపల్లి యుగంధర్ రెడ్డి,ఆదిరెడ్డి ,ఆర్టీసీ సిబ్బంది బోల్ల హరీష్,జెట్టి కనకయ్య,అంజయ్య,శ్రీనివాస్, రవి,రాజయ్య,రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# మనిషిలా మరమనుషులు!

# రోబోకు మెదడు



రోబోలకు కృత్రిమ మేధ జోడించటానికి చాలా ప్రయత్నాలే జరుగుతున్నాయి. దీని సాయంతో రోబోలు ఫ్యాక్టరీల్లో పనిచేయటం దగ్గరి నుంచి దివ్యాంగులకు, వృద్ధులకు సహకరించటం వరకూ ఎన్నెన్నో పనులు చేసి పెడుతున్నాయి. మరి వీటికి కృత్రిమ మెదడునూ జోడిస్తే? అసాధ్యమని కొట్టి పారేయకండి. చైనాలోని టియాంజిన్ యూనివర్సిటీ, సదరన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పరిశోధకులు రూపొందించిన రోబో గురించి తెలిస్తే ఔరా అనాల్సిందే. ఇది ప్రయోగశాలలో వృద్ధి చేసిన కృత్రిమ మెదడుతో పనిచేస్తుంది మరి.

చిప్‌ల మీద అవయవ (ఆర్గాన్ ఆన్ చిప్) పరిజ్ఞానం రోజురోజుకీ కొత్త పుంతలు తొక్కుతోంది. దీని విషయంలో చైనా పరిశోధకులు మరో ముందడుగు వేసి, బ్రెయిన్ ఆన్ చిప్‌గా మలిచారు. ప్రపంచంలోనే తొలిసారిగా చిప్ మీద 'నిజమైన' మెదడును అమర్చి, దాన్ని రోబోకు అనుసంధానం చేయటంలో విజయం సాధించారు. ఈ మెదడు సాయంతో వస్తువులను పట్టుకోవటం, అడ్డంకులను అధిగమించటం వంటి పనులను రోబో తేలికగా నేర్చుకోవటం విశేషం. ఇంతకీ ఈ చిప్ మీద మెదడును ఎలా సృష్టించారు? నిజానికిది పూర్తి స్థాయి మెదడు కాదు. ప్రయోగశాలలో వృద్ధి చేసిన మెదడులాంటి అవయవం. మనిషి పిండం మూలకణాలను ప్రయోగపాత్రలో ఉంచి, వాటిని స్వయంగా సంయోగం, విభజన చెందేలా చేయటం ద్వారా దీన్ని సృష్టించారు. ఇది మెదడులాంటి నిర్మాణాలు కలిగుంటుంది. ఎదుగుతూ ఉన్న మెదడు మాదిరిగా ప్రవర్తిస్తుంది. దీన్ని ఎలక్ట్రోడ్లతో కూడిన చిప్ మీద పెట్టి, రోబో తల భాగంలో అమర్చారు.

**మనిషి-రోబో తెలివి సంయోగం**

మెదడును కంప్యూటర్ ఇంటర్ఫేసెస్‌తో అనుసంధానం చేయటమనేది ఒక కొత్త పరిజ్ఞానం. మనిషి మెదడులోని విద్యుత్ సంకేతాల సాయంతో కంప్యూటర్ మీద పనులు చేయించటం దీనిలోని కీలకాంశం. టెస్లా అధినేత ఇలాన్ మస్క్ ఇటీవల న్యూరాలింక్ చిప్‌ను ఆరంభించిన తర్వాత ఇది విస్తృతంగా చర్చల్లో నానుతోంది కూడా. ఇది బ్రెయిన్‌కంప్యూటర్ ఇంటర్ఫేస్. దీన్ని మనిషి మెదడులో అమరుస్తారు. పైకేమీ తెలియదు. కానీ దీని సాయంతో బయట కంప్యూటర్‌ను నియంత్రించొచ్చు. మొబైల్ ఫోన్‌తో పనులు చేసుకోవచ్చు. ప్రమాదంలో గాయపడి అవయవాలు చచ్చుబడిన ఒకరికి ఇటీవల దీన్ని అమర్చారు కూడా. దీని సాయంతో ఆయన కంప్యూటర్ తెర మీద కర్సర్‌ను కదిలించటం, పాటలు వినటం, చదరంగం వంటి ఆటలు ఆడటం వంటి పనులెన్నో చేయగలిగారు. అందుకే బ్రెయిన్‌కంప్యూటర్ ఇంటర్ఫేస్ పరిజ్ఞానం నాడీ సమస్యలతో బాధపడేవారికి ముమ్ముందు కొత్త జీవితాన్ని ప్రసాదించగలదని ఆశిస్తున్నారు. తాజా బ్రెయిన్ అన్ చిప్ పరిజ్ఞానం దీనికి కొనసాగింపని చెప్పుకోవచ్చు. రోబోలు మనలాగా చూడలేవు కదా. ఇక్కడే 'కృత్రిమ' మెదడు తోడ్పడుతుంది. ఇది విద్యుత్ సంకేతాల ద్వారా పరిసరాలను గమనించటానికి తోడ్పడుతుంది. సిద్ధాంతపరంగా చూస్తే, సిమ్యులేటెడ్ వాతావరణంలో సంచరించటాన్ని రోబోలు నేర్చుకుంటాయన్నమాట. ఇది మనిషిరోబో సంయుక్త విషయగ్రహణ పరిజ్ఞానాన్ని, తెలివితేటలను అభివృద్ధి చేయటానికి దోహదపడగలదని పరిశోధకులు ఆశిస్తున్నారు.

**మెదడులాంటి గణన**

ప్రపంచంలో తొలి ఓపెన్ సోర్స్ బ్రెయిన్ ఆన్ చిప్ పరిజ్ఞానంగా పేర్కొంటున్న దీనికి మెటాబాక్ అని పేరు పెట్టారు. సాధారణంగా మెదడు అవయవాలు, చిన్న మెదళ్లను ప్రయోగాల కోసం వాడుకుంటారు. గతంలోనూ ఇలాంటి ప్రయోగాలు జరిగాయి. ఆరేళ్ల క్రితం ఆదిమ మానవుల శిలాజాల నుంచి సేకరించిన డీఎన్ఏతో సృష్టించిన మెదడుతో సాలీడులాంటి రోబోను నియంత్రించటానికి ప్రయత్నించారు. తాజా రోబోమెదడు సమ్మేళనం రెండు మైలురాళ్లను అధిగమించిందని చెప్పుకోవచ్చు. ఒకటి బంతిలా గుండ్రంగా ఉండటం. అంటే కణాలు 2డీలో కాకుండా 3డీలో వృద్ధి చెందాయన్న మాట. ఫలితంగా మరిన్ని సంక్లిష్టమైన నాడీ అనుసంధానాలకు వీలవుతుంది. తక్కువ తీవ్రత అల్ట్రాసౌండ్ సిమ్యులేషన్ కింద చిన్న మెదళ్లను అభివృద్ధి చేయటం ద్వారా ఇది సాధ్యమైంది. మరింత మెరుగైన తెలివిని సంతరించుకోవటానికీ ఉపయోగపడింది. రెండోది కృత్రిమ మేధ ఆల్గారిథమ్‌లతో జత చేయటం. దీంతో మెదడు అవయవాలకు ఇంకా ఎక్కువ సామర్థ్యాలు అబ్బాయి.

**జబ్బుల ప్రయోగాలకూ**

రోబోలకు అమర్చటానికే కాకుండా మెదడు మరమ్మతు, నాడీ సమస్యల అర్థం చేసుకోవటానికీ మెదడు అవయవాలు మంచి వేదిక కాగలవనీ భావిస్తున్నారు. అయితే ఇవి అంతగా పరిపక్వ దశకు చేరుకోకపోవటం, అవసరమైన పోషకాల సరఫరా కాకపోవటం వంటి అడ్డంకులు తలెత్తొచ్చని అనుకుంటున్నారు. అయితే తక్కువ తీవ్రతతో కూడిన అల్ట్రాసౌండ్ సిమ్యులేషన్‌లో వస్తున్న అధునాతన పద్ధతులు మెదడు అవయవాల వృద్ధి, పరికరాలతో సమ్మేళనంలో గణనీయమైన మార్పు తీసుకొచ్చే అవకాశముంది. నాడీ సమస్యల చికిత్స, మెదడు మరమ్మతు వ్యూహాలకు వీలు కల్పించనుంది. చిప్ మీద మెదడు పరిజ్ఞానం ప్రయోగదశలో ఆసక్తి కలిగిస్తున్నా ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది. ఉదాహరణకు ప్రస్తుతం రోబో హెల్మెట్‌లో అమర్చింది మెదడు నమూనా మాత్రమే. అసలు మెదడు కణజాలాన్ని ఇంకా పరీక్షించాల్సి ఉంది. అది విజయవంతమైతే రోబోలకు మనిషి మెదడును అమర్చటం మేలి మలుపు తిరుగు తుందనటం నిస్సందేహం.




**రోబోకు సజీవ చర్మం**


రోబోలు అనగానే లోహంతో కూడిన రూపమే గుర్తుకొస్తుంది. ఇవి మనలాంటి చర్మంతో ఉంటే? జపాన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టోక్యో పరిశోధకులు అలాంటి ఘనతే సాధించారు. రోబో ముఖాలకు 'సజీవ' చర్మాన్ని అతికించే విధానాన్ని గుర్తించారు. దీంతో రోబో ముఖ కవళికలు సహజంగా ఉంటాయి. నవ్వినప్పుడు మన ముఖం మాదిరిగా కనిపిస్తుంది. మనుషుల కణజాలాల నిర్మాణాలను అనుకరించటం ద్వారా జపాన్ పరిశోధకులు ఈ సజీవ చర్మాన్ని రూపొందించారు. ప్రయోగాత్మకంగా తయారుచేసిన ఇది చూడటానికి ఆటబొమ్మలా కనిపిస్తున్నప్పటికీ నిజం చర్మంలా కనిపించేలా చేయొచ్చని చెబుతున్నారు. ప్రయోగశాలలో సజీవ కణాల సాయంతో ఈ కృత్రిమ చర్మాన్ని అభివృద్ధి చేశారు. ఇది నిజం చర్మంలా మృదువుగానే కాకుండా ఎక్కడైనా తెగితే తనకు తానే మరమ్మతు చేసుకోగలదు. అందువల్ల ముమ్ముందు కదిలే హ్యూమనాయిడ్ రోబోలకు త్వరగా చిరగని, తమకు తామే నయమయ్యే చర్మాన్ని తయారు చేయటానికి తోడ్పడగలదని భావిస్తున్నారు. చర్మం ముడతలు, సౌందర్య సాధనాలు, శస్త్ర చికిత్సలు, చివరికి ప్లాస్టిక్ సర్జరీ వంటి వాటిపై చేసే పరిశోధనలకూ ఇది ఉపయోగపడగలదని భావిస్తున్నారు.



**మన చర్మ నిర్మాణాన్ని అనుకరిస్తూ..**

ఇంతకుముందు కృత్రిమ చర్మాన్ని రోబోకు అతికించటం కష్టంగా ఉండేది. చిన్న మేకుల సాయంతో అతికించినా రోబో కదిలినప్పుడు చిరిగిపోయేది. సాధారణంగా మన చర్మం పొర కొలాజెన్, ఎలాస్టిన్ వంటివాటికి అతుక్కొని ఉంటుంది. పరిశోధకులు కూడా దీన్నే అనుకరించారు. రోబోకు చిన్న చిన్న రంధ్రాలు చేసి కొలాజెన్‌తో కూడిన జిగురుద్రవాన్ని పూశారు. దాని మీద కృత్రిమ చర్మాన్ని అతికించారు. జిగురు ద్రవం అటువైపున రంధ్రాలకు అంటుకొని, ఇటువైపున చర్మాన్ని పట్టి ఉంచుతుంది. సహజంగా మృదువుగా ఉండటం వల్ల రోబో కదిలినా చిరగదు, ఊడిరాదు. రోబో లోపల అధునాతన యాక్చుయేటర్లను (కండరాలు) అమర్చితే మనుషుల మాదిరిగానే ముఖ కవళికలను సాధించొచ్చని పరిశోధకులు చెబుతున్నారు. చర్మ, తైల గ్రంథులు, రంధ్రాలు, రక్తనాళాలు, కొవ్వు, నాడులను జోడించటం ద్వారా మరింత మందమైన, నిజమైన చర్మాన్ని సృష్టించొచ్చనీ వివరిస్తున్నారు. తమకు తామే మరమ్మతు చేసుకుంటూ, పరిసరాలను మరింత కచ్చితంగా గుర్తిస్తూ మనుషుల మాదిరిగా నైపుణ్యంతో రోబోలు పనిచేస్తే ఇంకేం కావాలి?





# నా అనారోగ్యంతోనే 'లక్కీభాస్కర్' షూట్‌లో జాప్యం



దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీభాస్కర్'. అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దుల్కర్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన అనారోగ్యం వల్ల 'లక్కీభాస్కర్' షూట్‌లో జాప్యమైందన్నారు. "సినిమాల మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకోవడం నాకు నచ్చదు. ఈ ఏడాది మరో రెండు సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల వల్ల ఒక సినిమా క్యాన్సిల్ అయింది. మరొకటి చివరి నిమిషంలో వర్క్‌వుట్ కాలేదు. నా అనారోగ్యం కారణంగా 'లక్కీభాస్కర్' షూటింగ్ కూడా ఆలస్యమైంది. ఈ టీమ్ అంతా నాకు ఎంతో సపోర్ట్ చేసింది. దర్శకనిర్మాతల దగ్గర నుంచి లైట్‌మెన్ వరకు అందరూ నన్ను జాగ్రత్తగా చూసుకున్నారు. 'షూటింగ్ ఆపేద్దాం.. ఇంటికి వెళ్లండి' అని చెప్పేవారు. కానీ, అంత పెద్ద భారీ వేసి చిత్రీకరణ చేస్తున్నప్పుడు నా కోసం అది ఆగిపోకూడదు కదా.. అందుకే ఎంత నొప్పిగా ఉన్నా షూటింగ్‌లో పాల్గొన్నా" అని దుల్కర్ చెప్పారు.

## ఆ పేరు పోగొట్టుకోవడానికి రెట్టింపు శ్రమించా




2014లో టైగర్ ష్రాఫ్ హీరోగా వచ్చిన 'హీరోపంటీ' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు నటి కృతి సనన్. ఆ తర్వాత 'బరేలీ కి బర్ఫీ', 'దిల్‌వాలే' వంటి చిత్రాల్లోనూ నటించి బాలీవుడ్‌లో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, ఇండస్ట్రీలో 'టైగర్ ష్రాఫ్ హీరోయిన్' అని పిలవడంపై తాజాగా కృతి మాట్లాడారు. సినీ నేపథ్యం లేకుండా వచ్చినందుకు ఇండస్ట్రీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకోవడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు.

"నేను ఎన్ని పెద్ద ప్రాజెక్ట్‌లలో చేసినా 'టైగర్ ష్రాఫ్ హీరోయిన్' అనే పిలిచేవారు. మనకు సినీ నేపథ్యం లేనప్పుడు ప్రేక్షకులు ఇలాంటి పేర్లు పెట్టేస్తారు. 'హీరోపంటీ' తర్వాత నేను నటించిన 'బరేలీ కి బర్ఫీ' దర్శకురాలు అశ్వనీ పిల్లలు కూడా నన్ను ఇదే పేరుతో పిలిచేవారు. ఆ పేరు పోవాలని రెట్టింపు కష్టపడ్డాను. పరిశ్రమలోకి వచ్చాక 'హీరోపంటీ' లాంటి గొప్ప సినిమాలో అవకాశం రావడానికి ఎంతో సమయం పట్టలేదు. దాని కంటే ముందు నేను '1 నేనొక్కడినే'లో నటించా. 'హీరోపంటీ'లో కొత్త వాళ్లు కావాలని మేకర్స్ భావించారు. అప్పటికి నేను బాలీవుడ్‌లో నటించలేదు. అందుకే నన్ను ఎంపిక చేశారు. ఆ తర్వాత తెలుగు సినిమాలు చేసినప్పటికీ బాలీవుడ్ హీరోయిన్‌గానే గుర్తింపు వచ్చింది' అని కృతి సనన్ అన్నారు


## స్టైలిష్ రాజాసాబ్

ప్రభాస్ కొత్త తరహా కథలో నటిస్తుండడం ఓ విశేషమైతే... ఇందులో ఆయన కొత్త స్టైల్‌తో సందడి చేయనుండడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని 'రాజాసాబ్' బృందం చెబుతోంది. ప్రభాస్ కథానాయకుడిగా, మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'రాజాసాబ్'. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి. విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ నెల 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాకి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్‌ని ప్రకటించనున్నట్టు సినీ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. ప్రభాస్ తన కెరీర్‌లో చేస్తున్న తొలి రొమాంటిక్ హారర్ చిత్రమిదే. ఆయన లుక్ ఇందులో చాలా కొత్తగా ఉంటుందని, అంచనాలకి తగ్గట్టుగానే ఓ మైలురాయిగా నిలిచిపోయే చిత్రమిదని నిర్మాణ వర్గాలు తెలిపాయి. భారీ హంగులతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: కార్తీక్ పళని, కూర్పు: కోటగిరి వెంకటేశ్వరరావు, ప్రొడక్షన్ డిజైన్: రాజీవన్.



## కూలీ.. యాక్షన్ మొదలు

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ తెరకెక్కిస్తున్న చిత్రం 'కూలీ'. సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్ర కొత్త షెడ్యూల్ చెన్నైలో సిద్ధం చేసిన భారీ సెట్‌లో ప్రారంభమైనట్లు సమాచారం. శస్త్రచికిత్స కారణంగా వైద్యుల సలహా మేరకు కొన్ని రోజులుగా విశ్రాంతి తీసుకుంటున్న రజనీ ఈ షెడ్యూల్‌తో తిరిగి సెట్లోకి అడుగు పెడుతున్నారు. ఈ షెడ్యూల్‌లో భాగంగా రజనీతో పాటు ప్రధాన తారాగణంపై యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించనున్నట్లు తెలిసింది. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. దీంట్లో బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ అతిథి పాత్రలో తళుక్కున మెరవనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాకి సంగీతం: అనిరుధ్, ఛాయాగ్రహణం: గిరీశ్ గంగాధరన్.



## భారీ బడ్జెట్ అయినా.. అలాంటి సినిమాలకు నో చెప్పేస్తా



కెరీర్ ప్రారంభం నుంచి నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నిత్యా మేనన్. ఇటీవల జరిగిన 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఉత్తమ నటిగా పురస్కారాన్ని అందుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన ఎంపికల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'జాతీయ అవార్డు వస్తుందని నేను ఊహించలేదు. ప్రతి పాత్రకు గుర్తింపు రావాలని కోరుకోలేదు. ఎందుకంటే నేను ఎంచుకున్న రంగం అలాంటిది. నేను పోషించిన పాత్ర నాకు సంతోషాన్నిస్తే చాలనుకున్నా. దాన్ని దృష్టిలో పెట్టుకొనే పాత్రలను ఎంపిక చేసుకున్నా. భారీ బడ్జెట్‌తో తీసే మసాలా సినిమాల్లో అవకాశం వచ్చినా నో చెప్పేస్తా. అలాంటి పాత్రలంటే నాకు ఆసక్తి ఉండదు. మంచి పాత్ర అయితే చిన్న సినిమానైనా అంగీకరిస్తా. అది ఎప్పుడు ప్రారంభమవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తా. అందరూ అనుసరిస్తున్న మార్గంలోనే నేను కూడా వెళ్లాలన్న రూల్ లేదు కదా.." అని అన్నారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657